

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



శనివారం, 06 జూలై 2024





## ఎర్ర చందనం అక్రమ రవాణా వెనక ఉన్న పెద్ద తలకాయలను పట్టుకోండి

*** స్మగ్లర్లను నడిపిస్తున్నవాళ్లను పట్టుకోలేకపోతే ఎలా?**
*** శేషాచలంలో కొట్టేసిన దుంగలను ఎక్కడెక్కడ దాచిపెట్టారో తక్షణమే గుర్తించాలి**
*** జిల్లాలు, రాష్ట్రాలు దాటిపోతోంది... నిఘా వ్యవస్థలు పటిష్టపరచండి**
*** అటవీ శాఖ అధికారులకు ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం**
*** వై.ఎస్.ఆర్. కడప జిల్లా పోట్లదుర్తి జగనన్న కాలనీలో ఎర్ర చందనం డంప్, కేసు వివరాలు అందించిన అధికారులు**

శతఘ్ని న్యూస్: అత్యంత విలువైన ఎర్ర చందనాన్ని అడ్డగోలుగా నరికేసి జిల్లాలు, రాష్ట్రాలు దాటించి విదేశాలకు అక్రమంగా తరలించేస్తున్న క్రమంలో నిఘా వ్యవస్థను పటిష్టపరచాలని, అక్రమ రవాణా చేస్తున్నవారిని అరెస్టు చేయడంతోపాటు వాళ్ళ వెనక ఉన్న పెద్ద తలకాయలను అదుపులోకి తీసుకోవాలని అటవీ శాఖ అధికారులను ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆదేశించారు. ఇటీవల వై.ఎస్.ఆర్. కడప జిల్లా పోట్లదుర్తి జగనన్న కాలనీలో ఎర్ర చందనం డంప్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను కడప జిల్లా అటవీ శాఖ అధికారులు శుక్రవారం ఉప ముఖ్యమంత్రి కార్యాలయానికి నివేదించారు. ఈ క్రమంలో దూదేకుల బాషా, మహ్మద్ రఫీ, అరవోల్ల రఫీ, చెల్లుబోయిన శివ సాయిలను పోలీసులు అరెస్టు చేశారనీ, ఈ కేసుతో లతీఫ్ బాషా, లాల్ బాషా, జాకీర్, ఫక్రుద్దీన్ లకు సంబంధం ఉన్నట్లు గుర్తించారని తెలిపారు. జగనన్న కాలనీలో దాచి ఉంచిన డంప్ లో 158 ఎర్ర చందనం దుంగలు దొరికాయనీ, వీటి విలువ రూ.1.6 కోట్లు అని నివేదికలో పేర్కొన్నారు.

*** ఎక్కడెక్కడ డంప్స్ ఉన్నాయి?**

వై.ఎస్.ఆర్. కడప జిల్లాకు సంబంధించిన కేసు వివరాలు తెలుసుకున్నాక ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పందిస్తూ "శేషాచలం అడవుల్లో భారీగా ఎర్ర చందనం వృక్షాలను నరికేశారు. ఆ దుంగలను ఎక్కడెక్కడ దాచారో తక్షణమే గుర్తించండి. ఎర్ర చందనం స్మగ్లర్ల నెట్వర్క్ ను నడిపిస్తున్న కింగ్ పిన్స్ ను పట్టుకోవాలి. రవాణా దశలోనో, దాచి ఉంచిన దగ్గరో పట్టుకోవడంతోపాటు – నరికివేత కూలీలు, రవాణాదారులను తెర వెనక ఉండి నడిపిస్తున్నవాళ్లను గుర్తించి అరెస్టు చేయాలి. అలాంటి కింగ్ పిన్స్ ఎట్టి పరిస్థితుల్లో తప్పించుకోకుండా కేసులు పకడ్బందీగా నమోదు చేయాలన్నారు. గతంలో ఎర్ర చందనం స్మగ్లింగ్ కేసులో అరెస్టయి బెయిల్ మీద బయట తిరుగుతున్నవారి కార్యకలాపాలు, వాళ్ళకు ఎవరెవరితో లావాదేవీలు నడుస్తున్నాయి లాంటి అంశాలపై నిఘా ఉంచాలి. ఈ దిశగా అటవీ, పోలీసు శాఖలు సమన్వయంతో పని చేయాలి" అన్నారు.

*** ఎన్ని కేసుల్లో శిక్షలు పడ్డాయి?**

ఎర్ర చందనం అక్రమ రవాణాకు సంబంధించి ఇప్పటి వరకూ నమోదైన కేసుల వివరాలపై చర్చించారు. నమోదైన వాటిలో ఎన్ని కేసుల్లో శిక్షలుపడ్డాయో, ఎన్ని కేసులు వీగిపోయాయో వివరాలు అందించాలని అధికారులను ఆదేశించారు. కేసులు వీగిపోతే అందుకుగల కారణాలను పేర్కొనాలని స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాలు, నేపాల్ దేశంలో పట్టుబడ్డ కేసుల్లో అక్కడ ఉండిపోయిన ఎర్ర చందనం దుంగలను తిరిగి తెచ్చుకోవడంపైనా ప్రత్యేక దృష్టిపెట్టాలన్నారు.

## వారాహి దీక్షోద్వాసన గావించిన శ్రీ పవన్ కళ్యాణ్



శతఘ్ని న్యూస్: సమాజ క్షేమాన్ని, దేశ సౌభాగ్యాన్ని కాంక్షిస్తూ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు చేపట్టిన వారాహి ఏకాదశ దిన దీక్ష వారాహి అమ్మ వారి ఆరాధన, కలశోద్వాసన క్రతువుతో పరిసమాప్తమైంది. ప్రదోష కాలాన వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ దీక్షాబద్ధులైన శ్రీ పవన్ కళ్యాణ్ గారు వారాహి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏక హారతి, ద్వి హారతి, త్రి హారతి, చతుర్ధ, పంచ, నక్షత్ర హారతులు అమ్మవారికి సమర్పించారు. చివరిగా కుంభ హారతితో వారాహి ఏకాదశ దిన ఆరాధన సంపూర్ణం అయ్యింది. వేద పండితులు బ్రహ్మశ్రీ కోసిగంటి సుధీర్ శర్మ, హరనాథ్ శర్మ, వేణుగోపాల శర్మ పూజా క్రతువు పూర్తి చేసి ఆశీర్వచనాలు అందచేశారు.

* చాతుర్మాస దీక్ష

శ్రీ పవన్ కళ్యాణ్ గారు చాతుర్మాస దీక్ష చేయనున్నారు. గృహస్తాచార రీతిలో ఈ దీక్షను తలపెడుతున్నారు. అధికార కార్యకలాపాలను కొనసాగిస్తూనే శుభ తిథుల్లో మాత్రం దీక్ష వస్త్రాలను ధరిస్తారు. దీక్షా కాలంలో పరిమిత సాత్వికాహారం మాత్రమే స్వీకరిస్తారు.

## భవననిర్మాణ కార్మికుల సంక్షేమానికి కృషిచేస్తా - ఎమ్మెల్యే బొలిశెట్టి హామీ!



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం, భవననిర్మాణ కార్మికుల సంక్షేమానికి శాయశక్తులా కృషి చేస్తానని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. ఏరియా తాపీ వడ్రంగి సెంటరింగ్ రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్, ఎఐటీయూసి నాయకులు శుక్రవారం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ను కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. దానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. కూటమి అధికారంలోకి రావడంలో భవన నిర్మాణ కార్మికుల తోడ్పాటు ఎంతో ఉందని, వారి సమస్యలు పరిష్కారం చేయాల్సిన బాధ్యత తమపై ఉందని ఎమ్మెల్యే అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేయ తలపెట్టిన కొత్త ఇసుక విధానం బాగుందని, దానివల్ల గృహ యజమానులకు మేలు జరుగుతుందని, కార్మికులకు ఉపాధి పెరుగుతుందని యూనియన్ నాయకులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. భవననిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరించాలని, గత ఐదేళ్లుగా బోర్డులో పెండింగులో ఉన్న క్లెయిములను పరిష్కరించాలని, వెల్ఫేర్ బోర్డును పటిష్టం చేసి పాత సభ్యత్వాల పునరుద్ధరణ, కొత్త సభ్యుల నమోదు కొనసాగించాలని యూనియన్ నాయకులు ఆ వినతిపత్రంలో కోరారు. గత ప్రభుత్వం దారి మళ్లించిన నిధులను తిరిగి బోర్డుకు జమ చేయాలని, వృద్ధులైన కార్మికులకు వెల్ఫేర్ బోర్డు నుండి పింఛను ఇవ్వాలని కోరారు. వెల్ఫేర్ బోర్డు సభ్యులుగా ఉండి మృతి చెందిన కార్మిక కుటుంబాలను ఆదుకోవడానికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలని యూనియన్ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ భవననిర్మాణ కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ప్రాధాన్యతా క్రమంలో సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని, ఆర్థిక సమస్యలను అవగాహన చేసుకుని చక్కదిద్దడానికి తమకు కొంత సమయం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా భవననిర్మాణ కార్మికసంఘం అధ్యక్షుడు దువ్వా శ్రీనివాస్, కార్యనిర్వాహక అధ్యక్షుడు పడాల శ్రీనివాస్, కార్యదర్శి అత్తిలి బాబీ, కోశాధికారి కోడే సాయి బాలాజీ, భవననిర్మాణ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు అంకం భాస్కరరావు, యూనియన్ నాయకులు శెట్టి సింహాచలం తదితరులు పాల్గొన్నారు. తొలుత యూనియన్ నాయకులు ఇటీవల ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
శనివారం, 06 జూలై 2024




# త్వరలో పరిశ్రమల ప్రతినిధులతో పర్యావరణ నిబంధనల అమలుపై సమావేశం



*** జల, వాయు, శబ్ద కాలుష్య నియంత్రణపై ఎప్పటికప్పుడు సమీక్షించాలి**
*** వికసిత భారత్ - 2047 లక్ష్యంలో భాగంగా కర్బన ఉద్గారాలు తగ్గిద్దాం**
*** సముద్రపు కోత సమస్యపై సమగ్రంగా అధ్యయనం చేయాలి**
*** పర్యావరణ పరిరక్షణ, నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలి**
*** పంట కాలువల్లోకి వ్యర్థాలు విడిచిపెడుతున్న వీరభద్ర ఎక్స్ పోర్ట్స్ సంస్థకు షోకాజ్ నోటీసులు**
*** స్వచ్ఛమైన గాలి, నీరు పొందటం ప్రజల హక్కు**
*** కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో సమీక్షలో ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్**

శతఘ్ని న్యూస్: 'పర్యావరణ నిబంధనలు పారిశ్రామిక ప్రగతికి అవరోధం కాదు. పర్యావరణహితంగా పరిశ్రమలు నిర్వహించడం అవసరం. అందుకు అనుగుణంగా ఎలాంటి విధానాలు అనుసరించాలనే అంశంపై ఎప్పటికప్పుడు పరిశ్రమల నిర్వాహకులు, ప్రతినిధులకు అవగాహన కల్పించాలి. నిబంధనల అమలుని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల'ని కాలుష్య నియంత్రణ మండలి అధికారులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆదేశించారు. ఇందులో భాగంగా త్వరలో పరిశ్రమల ప్రతినిధులతో పర్యావరణ నిబంధనల అమలుపై సమావేశం నిర్వహించాలన్నారు. పారిశ్రామిక కాలుష్యంపై ప్రజలు ఎదుర్కొంటున్న బాధలు తెలియచేయడంతోపాటు, పరిశ్రమల ప్రతినిధుల సాదకబాధకాలు తెలుసుకొనేలా ఈ సమావేశం ఉండాలని తెలిపారు. శుక్రవారం సాయంత్రం మంగళగిరిలోని తన నివాసంలో కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో కాలుష్య నియంత్రణ మండలి కార్యకలాపాలు, కాలుష్య నియంత్రణకు అనుసరిస్తున్న విధానాలతోపాటు జల, వాయు, శబ్ద కాలుష్యానికి సంబంధించిన గణాంకాలను అధికారులు వివరించారు. పర్యావరణ సంబంధిత విషయాలకు సంబంధించి 'పర్యావరణ యాప్', వెబ్ సైట్ అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. వాయు, జల, శబ్ద కాలుష్యాలు ఏ స్థాయిలో ఉన్నాయో కూడా అందులో పొందుపరుస్తున్నట్లు వివరించారు.

*** సాగర జల కాలుష్యంతో మత్స్య సంపదకు ముప్పు**

ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "పారిశ్రామిక కాలుష్యాన్ని ఎప్పటికప్పుడు గుర్తించాలి. ఇందుకు సంబంధించి ఆడిట్ నిర్వహించాలి. స్వచ్ఛమైన గాలి, నీరు పొందటం ప్రజల హక్కు. సముద్ర తీరం వెంబడి ఉన్న పరిశ్రమలు వ్యర్థాలను శుద్ధి చేయకుండా సముద్రంలోకి విడిచిపెట్టడంతో మత్స్య సంపదకు ముప్పు వాటిల్లుతోంది. ఫలితంగా మత్స్యకారులు డీప్ సీలోకి వెళ్ళి వేటాడాల్సి వస్తోంది. మత్స్యకార ప్రతినిధులు పలు సందర్భాల్లో ఈ విషయంపై ఆందోళన చెందుతూ ఫిర్యాదులు చేశారు. మత్స్య సంపదతోపాటు సముద్రంలో ఉండే జల, జీవచరాలు నాశనం అవుతున్నాయి. ఈ విషయంపై పీసీబీ దృష్టి సారించాలి" అన్నారు. ఈ సందర్భంగా పరవాడ ఫార్మా సంస్థల మూలంగా తాడి గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రస్తావించారు. పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకత గురించీ, ఇందుకు సంబంధించి ఉన్న నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా పట్టణాలు, నగర పాలక సంస్థల్లో మురుగు నీటి నిర్వహణపై చర్చించారు. మురుగు నీటి నిర్వహణ ప్లాంట్ల ఏర్పాటు, వాటికి అనుసరించాల్సిన శాస్త్రీయ విధానాల అమలుపై సంబంధిత శాఖల అధికారులతో చర్చించాలన్నారు. నిర్మాణ రంగంలో వచ్చే వ్యర్థాలను, నిర్మాణాల కూల్చివేత తరవాత వచ్చే వ్యర్థాలను కూడా నిబంధనలకు అనుగుణంగా పారవేయడంపై అవగాహన కల్పించాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. సిమెంట్ కంపెనీలు పర్యావరణ నిబంధనలు ఏ మేరకు అమలు చేస్తున్నాయో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

*** సముద్రపు కోత ఆందోళనకరం**

సుదీర్ఘ సాగర తీరం ఉన్న మన రాష్ట్రంలో సముద్రపు కోత ఆందోళనకరంగా ఉందని శ్రీ పవన్ కళ్యాణ్ గారు తెలిపారు. ఉప్పాడ సముద్రపు కోతకు సంబంధించి ఇటీవల పరిశీలించిన అంశాలపై చర్చించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో సుమారు 70 కిమీ సముద్రపు కోతకు గురైందని అధికారులు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తీరంలో 31శాతం మేర సముద్రపు కోతకు గురైందని తెలిపారు. సముద్రపు కోత, పర్యవసానాలు, కోత అరికట్టడానికి తీసుకోవాల్సిన చర్యలపై నిపుణులతో అధ్యయనం చేయించాలని ఉప ముఖ్యమంత్రివర్యులు ఆదేశించారు.

*** వీరభద్ర ఎక్స్ పోర్ట్స్ సంస్థకు షోకాజ్ నోటీసులు**

కాకినాడ జిల్లా గురజనాపల్లిలో ఉన్న వీరభద్ర ఎక్స్ పోర్ట్స్ సంస్థ పర్యావరణ నిబంధనలు ఉల్లంఘిస్తున్న విషయాన్ని ఈ సమీక్షలో చర్చించారు. ఈ సంస్థ రోజుకి 25 టన్నుల ఉత్పత్తికి అనుమతులు పొంది 56 టన్నులు ఉత్పత్తి చేస్తున్నట్లు గుర్తించామని అధికారులు వివరించారు. ఈ సంస్థ నుంచి వచ్చే వ్యర్థ జలాలు, ఆక్వా వ్యర్థాలు నిర్వహణకు అక్కడి ఎఫ్లుయెంట్ ట్రీట్మెంట్ ప్లాంట్స్ సామర్థ్యం సరిపోదని.... అక్కడి వ్యర్థాలను బైపాస్ చేస్తున్నారని అధికారులు తెలిపారు. ఇంత సామర్థ్యంతో అక్కడి ప్లాంట్ పని చేయాలంటే మరో 11 ఎకరాలు కూడా ఉండాలనీ, కానీ తక్కువ విస్తీర్ణంలోనే సంస్థను నడిపిస్తున్నారని వివరించారు. రొయ్యలను వలిచే ప్రక్రియలో సైతం ఈ సంస్థ నిబంధనలకు విరుద్ధంగా పని చేస్తోందని... పరిసర గ్రామాల్లో చిన్న చిన్న యూనిట్స్ ద్వారా వలిపించి ఆ వ్యర్థాలను అక్కడే పారవేస్తున్నట్లు గుర్తించామని ఉప ముఖ్యమంత్రివర్యుల దృష్టికి అధికారులు తీసుకువచ్చారు. ఈ వ్యర్థాలను స్థానికంగా పారవేయడం వల్ల కాలుష్యం పెరగటం, గ్రామాలలో వివాదాలు తలెత్తుతున్నాయని తెలిపారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పందిస్తూ "ఈ సంస్థ వ్యర్థ జలాలను పంట కాలువల్లోకి విడిచిపెడుతున్న విషయాన్ని పేర్కొంటూ ఆ ప్రాంత రైతులు ఇప్పటికే ఆందోళనలో ఉన్నారు. ఈ సంస్థకు షోకాజ్ నోటీసులు జారీ చేసి 15 రోజుల్లోగా వివరణ తీసుకోండి. అక్కడ జరుగుతున్న నిబంధనల ఉల్లంఘనపై లోతుగా విచారణ చేపట్టాలి" అని ఆదేశించారు.

*** ప్రధాని శ్రీ మోదీ లక్ష్యంలో భాగం కావాలి**

వికసిత భారత్ 2047 అనే ప్రధాని మోదీ గారి లక్ష్యం ఎంతో విస్తృతమైనదని, పారిశ్రామిక, రవాణా రంగ ప్రగతిలో భాగంగా కర్బన ఉద్గారాలు తగ్గించడం కూడా అవసరమని, ఇందుకు అనుగుణంగా పీసీబీ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. దీనిపై ప్రత్యేకంగా చర్చించాలని, మన రాష్ట్రం మోదీ గారి లక్ష్యంలో భాగమై, కర్బన ఉద్గారాలు తగ్గించడంలో ముందంజలో ఉండాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శి శ్రీ బి.శ్రీధర్, మండలి ముఖ్య అధికారులు శ్రీ ఎన్.వి.భాస్కరరావు, శ్రీ కె.శ్రీరామమూర్తి, శ్రీ పి.ప్రసాదరావు, శ్రీ ఎం.రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శనివారం, 06 జూలై 2024







## కేపి పాలెం నార్త్ కుళాయి చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే నాయకర్



శతఘ్ని న్యూస్: నరసాపురం, కేపి పాలెం నార్త్ గ్రామంలో గల రక్షిత మంచినీటి సరఫరా విభాగాన్ని, మరియు మంచినీటి చెరువును, నర్సాపురం నియోజకవర్గం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ శుక్రవారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు సమయానికి త్రాగునీరు ఇవ్వడం లేదని ఎమ్మెల్యే నాయకర్ దృష్టికి తీసుకురాగా, అధికారులను వివరణ కోరి, పలు విషయాలను తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలకు పరిశుభ్రమైన మంచినీటిని అందిచడమే ప్రభుత్వం లక్ష్యమని, ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా, త్రాగునీరు అందించడానికి కృషి చేస్తామని అన్నారు. గ్రామంలో ఎక్కడైనా పైపు లైన్లు లీకేజీలు ఉంటే వెంటనే వాటికి మరమ్మత్తులు చేయాలని, త్రాగునీరు కలుషితం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మంచినీటి సరఫరా విభాగంలో ఫిల్టర్ బెడ్లు, మరియు ఇతర పరికారాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ అధికారులు, జనసేన-టిడిపి-బిజెపి నాయకులు, సచివాలయం సిబ్బంది మరియు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## నారాయణ స్కూల్ వనమహోత్సవంలో పాల్గొన్న జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: కళ్యాణదుర్గం నారాయణ స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్కూలు యాజమాన్యం వారి ప్రత్యేక ఆహ్వానంతో కళ్యాణదుర్గం జనసేన ఇంచార్జ్ బాల్యం రాజేష్, జనసేన జిల్లా కార్యదర్శులు లక్ష్మీ నరసయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరితోపాటు జనసేన నియోజకవర్గ క్రమశిక్షణ కమిటీ సభ్యులు గంగరాజు, జనసేన కళ్యాణదుర్గం పట్టణ ఉపాధ్యక్షులు రుహుల్ల, జనసేన కంబదూరు మండల ఉపాధ్యక్షులు వెంకటేష్, జనసేన వీరమహిళ శ్రావణి, జనసేన నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్కూల్ ఆవరణంలో చెట్లు నాటి, టీ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా చెట్లు నాటి, వాటిని జాగ్రత్తగా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.




## కత్తి వెంకటరమణకు నివాళులర్పించిన కూటమి నాయకులు



శతఘ్ని న్యూస్: రాజంపేట, వీరబల్లి మండలం, తాటికుంటపల్లి గ్రామంలో రాజంపేట అసెంబ్లీ పార్లమెంట్ జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ మరియు ఎన్డీయే కూటమి నేతలతో కలిసి ఇటీవల విద్యుత్ షాక్ కు గురైన కత్తి వెంకటరమణ స్వగృహం నందు మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన తండ్రి కృష్ణమూర్తితో జరిగిన సంఘటన విషయం గురించి చర్చించి కారకులైన భాదితులను అధికారుల ద్వారా చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఎన్డీయే కూటమి ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట అసెంబ్లీ పార్లమెంట్ జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్, జనసైనికులు, స్థానిక గ్రామస్థులు గ్రామ తెలుగుదేశం నాయకులు భాస్కర్ రాజు, రాజంపేట పార్లమెంట్ టీడీపీ మహిళా కార్యదర్శి మల్లూరు సునీత, బీజేపీ నేత రమణగౌడ, మాజీ సర్పంచ్ మాజీ జడ్పీటీసీ రామచంద్రయ్య, ఎన్డీయే కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కలెక్టరుకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్



శతఘ్ని న్యూస్: పశ్చిమగోదావరి జిల్లా నూతన కలెక్టరుగా నియమితులైన శ్రీమతి సి.నాగరాణిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్. ఈ కార్యక్రమంలో జనసేన-టిడిపి-బిజెపి నాయకులు జనసేన వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు

## కొవ్వూరులో జనసేన ఆత్మీయ సమావేశం



శతఘ్ని న్యూస్: కొవ్వూరు నియోజకవర్గం, కొవ్వూరు మండలం, దొమ్మేరు ఎన్.హెచ్5 హోటల్ నందు జనసేన నియోజకవర్గ నాయకుల ఆత్మీయసమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం గాయత్రి వెంకటేశ్వరరావు, సుంకర సత్తిబాబు, గంటా కృష్ణ, ఉప్పుటూరి చిరంజీవి, దేగల రాము ఆధ్వర్యంలో ఈ సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పికే రంగారావు, బాబ్జి, కొప్పాక విజయ్ కుమార్, బంగారయ్య, ఎంపిటీసిలు, సర్పంచ్ లు, మండల స్థాయి నాయకులు, గ్రామాధ్యక్షులు, జనసేనలో ఏక్టీవ్ పనిచేసే జనసైనికులు మొదలైన వారు ఈ కార్యక్రమంలో పాల్గొని రాబోయే రోజుల్లో ఎండిఏ కూటమిలో రావాల్సిన పదవలు, గౌరవం తగ్గకుండా ఉండాలంటే మనమంతా కలిసి మెలిసి పనిచేస్తే నియోజకవర్గంలో మన జనసేన నాయకులు కు అవకాశాలు పెరిగి సమాజానికి మన వంతుగా సేవచేసే అవకాశాలు పెరిగే అవకాశం ఉంటుంది. రాబోయే 2029 నాటికి బలపడి జనసేన సత్తా చాటుదామని అన్నారు.

## మృతిని కుటుంబానికి ఆర్థిక సాయం అందచేత



శతఘ్ని న్యూస్: విజయవాడ, 47వ డివిజన్ నిస్వార్థ జనసైనికుడు చిట్ల సతీష్ మృతి చెందారు. విషయం తెలుసుకున్న జనసేన పార్టీ ప్రచార కమిటీ విజయవాడ అర్బన్ కో-ఆర్డినేటర్ తిరుపతి సురేష్, సతీష్ మృతదేహాన్ని శుక్రవారం సందర్శించారు. అనంతరం మృతుని భార్యను పరామర్శించి రూపాయలు 10000 ఆర్థిక సాయం అందజేశారు. మృతుని కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గౌరీ శంకర్, రత్నకుమారి, మహంకాళి, నరేష్ పాల్గొన్నారు.

## ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరులతో వంశీకృష్ణ చౌదరి సమీక్ష




శతఘ్ని న్యూస్: పలాస, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరులతో పలాస నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుడు వంశీకృష్ణ చౌదరి సమీక్ష నిర్వహించారు. వచ్చే ఐదేళ్లలో ప్రతి ఇంటికి రక్షిత మంచి నీటి కనెక్షన్ అందించి దేశంలోని ఉత్తమ పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా అనిపించుకోవాలన్నా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లక్ష్యం కోసం జనసేన పార్టీ పలాస నియోజకవర్గ నాయకులు దువ్వాడ వంశీకృష్ణ చౌదరి గ్రామీణ త్రాగునీటి సరఫరా విభాగం వజ్రపు కొత్తూరు మండల ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష జరిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశయం జల్ జీవన్ మిషన్, 2019 ఆగస్టు 15న మిషన్ ప్రారంభించిన సమయంలో, భారతదేశంలోని 19.27 కోట్ల కుటుంబాలలో కేవలం 3.23 కోట్ల (17 శాతం) కుటుంబాలకు మాత్రమే నీటి కనెక్షన్లు ఉన్నాయన్నారు. జల్ జీవన్ మిషన్ పథకంలో భాగంగా పుకొత్తూరు మండలంలో గుత్తేదారులు టెండర్లు వేసి 65 గ్రామాలలో మాత్రమే పనులు పూర్తి చేసి కుళాయిల ద్వారా నీరు అందిస్తున్నారని ఆయన అన్నారు. వజ్రపుతూరు మండలంలో 122 గ్రామాలకు గాను 73 గ్రామాలకి టెండర్లు వేసి 65 గ్రామాలలో నిర్మాణ పనులు పూర్తిచేసి రక్షిత మంచినీటి నీరు అందిస్తున్నారని, 50 శాతం గ్రామాల్లో పనులుకి టెండర్లు పిలవకుండా గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ఆయన విమర్శించారు. 57 గ్రామాలకు టెండర్ల పిలిచి పనులు పూర్తి చేసి వీలైనంత త్వరలో నీరు అందిస్తామని వంశీకృష్ణ చౌదరి అన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 06 జూలై 2024


## రూ.10 కోట్లతో లింకు రోడ్లు నిర్మిస్తాం: బొలిశెట్టి శ్రీనివాస్



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం, మార్కెట్ యార్డ్ లో ఏడాదికి రెండు కోట్లతో అనుసంధాన రహదారుల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం తాడేపల్లిగూడెం మండలం పడాల మార్కెట్ యార్డ్ ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఐదేళ్లలో రూ.10 కోట్లతో లింక్ రోడ్లు నిర్మిస్తామన్నారు. అవసరమైతే సీఎం చంద్రబాబును మరిన్ని నిధులు కోరతామన్నారు. అధికారులు రైతాంగ శ్రేయస్సు కోసం పనిచేయాలన్నారు. అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. మార్కెట్ యార్డ్ ను ఆకస్మికంగా తనిఖీ చేస్తా అని ఏమైనా తేడాలు ఉంటే ఉపేక్షించేది లేదన్నారు. అవినీతి పాల్పడితే ఊరుకోమని హెచ్చరించారు. రైతాంగానికి మేలైన సేవలు అందించేలా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఆయన వెంట ఏఎంసీ గ్రేడ్–1 కార్యదర్శి ఎం ఎన్ వి ప్రభాకర్, ఉమ్మడి నాయకులు ఉన్నారు.

## బలుసులమ్మ చల్లని ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం, బలుసులమ్మ చల్లని ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. పట్టణంలోని బలిసిలమ్మ ఆలయం వద్ద ప్రతి శుక్రవారం నిర్వహించి అన్న సమారాధన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో వచ్చే ఏడాది జాతర జరుపుకునేందుకు సన్నాహాలు చేస్తామని స్పష్టం చేశారు. అమ్మవారి పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు త్వరలోనే నూతన కమిటీ ఏర్పాటు చేసుకుందామన్నారు. అన్నసమారాధన ఏర్పాటుకు సహకరించిన సీతారామయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పూర్వపు బలుసులమ్మ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## దళిత నేతల హత్యలపై దర్యాప్తునకు ఆదేశించండి



శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా, కోనసీమలో గడిచిన అయిదు ఏళ్ళలో పలువురు దళిత నేతలు హత్యకు గురి అయ్యారని వాటిపై పోలీస్ లు దర్యాప్తు పూర్తి చేయకుండా మూలన పడేశారని రాష్ట్ర కార్మిక శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ డిజిపి ద్వారక తిరుమల రావుకి వివరించారు. శుక్రవారం మర్యాదపూర్వకంగా డిజిపిని కలసిన ఆయన అయినవిల్లికి చెందిన వాలంటీర్ జనుపల్లి దుర్గా ప్రసాద్ హత్యకు గురి అయ్యి రెండు సంవత్సరాలు అయినా దర్యాప్తు చేయకుండా పోలీస్ లు మూలన పడేసారన్నారు. అక్కడ పని చేస్తున్న ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్, సీఐ ప్రశాంత్ ఈ కేసు మొత్తాన్ని మూసేసారన్నారు. అతని భార్య బిడ్డలకు న్యాయం జరగాలన్నారు. అదే విధంగా అనాతవరంలో హత్యకు గురయిన దళిత యువకుడి కేసు కూడా గాలిలో కలసిపోయిందని వీటిపై దర్యాప్తు చేయాలని మంత్రి సుభాష్ కోరారు. ప్రత్యేక అధికారిని నియమించి ఈ కేసులో దాగి ఉన్న మిస్టరీలను చేదిస్తామని  డిజిపి తిరుమల రావు మంత్రితో అన్నారు.

## కందులదుర్గెష్‌కుశుభాకాంక్షలు తెలిపిన శ్రీమతి మాక షాలిని



శతఘ్ని న్యూస్: రాజమండ్రి, జనసేన పార్టీ నిడదవోలు ఎమ్మెల్యే మరియు పర్యాటక, సాంస్కృతిక & సినిమాటోగ్రఫీ శాఖ మంత్రిగా భాద్యతలు స్వీకరించిన కందుల దుర్గేష్ ని గాజువాక నియోజకవర్గ జనసేన పార్టీ 68వ వార్డు అధ్యక్షురాలు శ్రీమతి మాక షాలిని వారి స్వగృహము నందు కలిసి మాట్లాడి అభినందనలు తెలిపారు.

## పి.హరిప్రసాద్ కు శుభాకాంక్షలు తెలిపిన సర్వేపల్లి జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: మంగళగిరి, సర్వేపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు, మహిళా అధ్యక్షురాలు గుమ్మినేని వాణి భవాని నాయుడు శుక్రవారం మంగళగిరి పార్టీ కార్యాలయంలోని నూతనంగా శాసనమండలికి ఎన్నికైన హరి ప్రసాద్ ని కలిసి సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నుంచి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకి సన్మానం



శతఘ్ని న్యూస్: కళ్యాణదుర్గంకు విచ్చేసిన జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రని కళ్యాణదుర్గం జనసేన నాయకులు సన్మానించడం జరిగింది. కళ్యాణదుర్గంకు విచ్చేసిన జనసేన పార్టీ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రతో జనసేన ఇంచార్జ్ బాల్యం రాజేష్ నివాసంలో ప్రత్యేకంగా సమావేశం అవడం జరిగింది. ఈ సమావేశంలో జనసేన ఇంచార్జ్ బాల్యం రాజేష్ తో పాటు జనసేన జిల్లా కార్యదర్శులు లక్ష్మీ నరసయ్య, నియోజకవర్గ క్రమశిక్షణ కమిటీ సభ్యులు గంగరాజు, నియోజకవర్గ మీడియా ఇంచార్జ్ రాయుడు, వీరమహిళలు షేక్ తార, కల్పన, జ్యోత్స్న, జనసేన నాయకులు శివ, భాను తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని జనసేన పార్టీ భవిష్యత్తు కార్యచరణ గురించి చర్చించడం జరిగింది. ఈ సమావేశ అనంతరం కళ్యాణదుర్గం పట్టణముకు విచ్చేసిన జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శులు నాగేంద్రని కళ్యాణదుర్గం జనసేన పార్టీ తరపున ఘనంగా సన్మానించడం జరిగింది.

## ఎన్నికల్లో చెప్పిన మాట ప్రకారం రైతులకు అండగా ఎమ్మెల్యే పంతం నానాజీ




శతఘ్ని న్యూస్: కాకినాడ రూరల్, గత ప్రభుత్వ అసమర్ధ పాలన వల్ల శాఖలలో నిధులు లేకపోవడంతో అధికారులు ఏమి చేయలేమని తెలపడంతో తన సొంత నిధులతో గత 20 రోజులుగా కరప మండల పరిధిలో గల రైతులకు అవసరమైన గ్రామాలకు సుమారు 10,000 ఎకరాలకు నీరు అందించే పెద్ద కాలువలలో పూడిక తీత మరియు గుర్రపు డెక్క తొలగింపు పనులు చేయించారు. శుక్రవారం కరప మండలంలో పూడిక తీత పనులు పూర్తి చేసుకున్న సందర్భంగా కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు పంతం నానాజీ తనయుడు పంతం సందీప్ కూరాడ గ్రామంలో పూడిక తీత పనులను పరిశీలించడం జరిగింది. స్థానిక ఎన్.డి.ఏ కూటమి నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
శనివారం, 06 జూలై 2024

# అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘానికి నూతన నాయకత్వం





శతఘ్ని న్యూస్: ఏలూరు జిల్లా కెనాల్ రోడ్ లో ఉన్న అంబికా థియేటర్ దగ్గర రాయల్ స్టార్ కళ్యాణ మండపం నందు అఖిలభారత వడ్డెర సంక్షేమ సంఘం ఏలూరు జిల్లా నూతన కమిటీ కార్యవర్గ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సమావేశానికి విశిష్ట అతిథిగా ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), ముఖ్య అతిథులుగా ఏలూరు జనసేన పార్టీ ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు టిడిపి నాయకులు కొట్టు మనోజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ ఏలూరు జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన ఏడుకొండలకి, గౌరవ అధ్యక్షులు వెంకటేశ్వరరావుకి, మరియు ఇతర కార్యవర్గానికి అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. విభిన్న వర్గాల మధ్యలో ఆయా సామాజిక వర్గాల మధ్యన సంఘాన్ని కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రతి సామాజిక వర్గాల్లోనూ ఇలానే ఉంటుందన్నారు. నాకు 30 సంవత్సరాలుగా ఈ వడ్డెర సంఘంతో సంబంధాలు ఉన్నాయి. ఇదివరకు క్రమశిక్షణగా అనేక సమస్యలు పరిష్కారం చేసుకునే సంప్రదాయం ఉండేది. ఇదే సంఘం నుండి ఏలూరులో ఇద్దరు కౌన్సిలర్లుగా కార్పొరేటర్లుగా ఎన్నికయ్యారు, ఒకరు టిడిపి నుండి మరొకరు వైసీపీ నుండి ఎక్కడైనా నాయకత్వ పట్టిమ ఉన్నప్పుడు ఆ నాయకుడు మిగతా సామాజిక వర్గంలో ఉన్న యువతీ యువకులను, పెద్దవాళ్ళను, చైతన్యపరచాలని ప్రభుత్వం ఇస్తున్న సహకారం అందిపుచ్చుకునేలా గెలిపించుకున్న నాయకుడిని ఆర్థికంగా, రాజకీయంగా, వ్యాపార పరంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరారు. ఏ రంగం అభివృద్ధి చెందాలన్నా ఈ వడ్డెర కమ్యూనిటీ నుండే వస్తారని, శ్రమ అనేదానికి వడ్డెర సంఘం ముందు ఉంటారని, యువతి యువకులు పై స్థాయి చదువులు చదువుకొని అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారు. ఈ నూతనంగా ఎన్నుకాబడిన కమిటీని జిల్లా అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, కార్యవర్గానికి శుభాకాంక్షలు. గత పది సంవత్సరాలుగా వడ్డెర సంఘం విచ్ఛిన్నమైంది. రాజకీయ అవకాశాలు వచ్చిన తరువాత సంఘంలో అనేక సమస్యలు ఏర్పడ్డాయి. మనం అభివృద్ధి చెందాలన్నా సంఘం అభివృద్ధి చెందాలన్న క్రమశిక్షణ అనేది చాలా అవసరం. మనలో చైతన్యం పెరగాలి. మనం గట్టిగా బలంగా యూనిటీగా ఉన్నప్పుడు రాజకీయ పార్టీలు రాజకీయ నాయకులు పనిచేస్తారు. వర్గాలుగా చీలిపోతే ఎవరు కూడా పట్టించుకోరని, చాలా చురుకైన చైతన్యం కలిగిన అవగాహన కలిగిన నూతనంగా ఎందుకు కాబడిన నాయకత్వం వడ్డెర సంఘానికి ఈరోజు ఏర్పడింది. కనుక వారి ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో అఖిలభారత వడ్డెర సంఘం చాలా బలంగా దూసుకుపోతుందని చాలా బలంగా పనిచేస్తుందని విశ్వసిస్తున్నానని అన్నారు. పూర్తిస్థాయిలో ఏ సమస్యలు ఉన్నా గాని మన ఎమ్మెల్యే బడేటి చంటి గారు పరిష్కారం చేస్తారని, ఏలూరు నియోజకవర్గ ప్రజలందరూ కలిసి కూటమి ద్వారా ఘనమైన మెజారిటీతో గెలిపించిన పెద్దలు సోదరులు మన బడేటి చంటి గారికి ఈ విధంగా అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ సంఘంలో నూతనంగా ఎన్నుక కాబడిన ప్రతి ఒక్కరూ ఈ సంఘం అభివృద్ధికి పాటుపడాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లెపు నాగేశ్వరరావు, జాతీయ అధ్యక్షులు వేముల లక్ష్మణరావు, జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజె శ్రీనివాసరావు, జాతీయ మహిళా అధ్యక్షురాలు వేముల తిరుమల దేవి, రాష్ట్ర యువజన అధ్యక్షులు పల్లపు మహేష్ బాబు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వేముల శివ పార్వతి, జాతీయ యువజన అధ్యక్షులు మంజుల రమేష్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గుంజె నారాయణ వివిధ హోదాల్లో ఉన్న జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, వడ్డెర సంఘం కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పిడుగు హరి ప్రసాద్ కు అభినందనలు

శతఘ్ని న్యూస్: మంగళగిరి, జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ మొదటి ఎమ్మెల్సీగా ఎన్నిక కాబడిన పవన్ కళ్యాణ్ వ్యక్తిగత రాజకీయ కార్యదర్శి పిడుగు హరి ప్రసాద్ ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొనబోయిన శ్రీనివాస్ యాదవ్, జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరావు వారిని మర్యాదపూర్వకంగా కలసి అభినందనలు తెలియజేయడం జరిగింది.



## జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ను కలిసిన వినియోగ దారుల సంఘం ప్రతినిధులు




శతఘ్ని న్యూస్: డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ గా రావిలాల మహేష్ కుమార్ గురువారం పదవి భాధ్యతలు స్వీకరించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా వినియోగదారుల సంఘం(రి. నెం :382/2023) అధ్యక్షులు అరిగెల వెంకట రామారావు, ప్రధాన కార్యదర్శి, క్యాప్ కో-జిల్లా కో-ఆర్డినేటర్ జి ఎన్ రావు, కోశాధికారి గొనెమడతల రవికుమార్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మహేష్ కుమార్ కు పూలబొకే ఇచ్చి, శాలువా కప్పి అభినందనలు తెలిపారు. డాక్టర్ బి ఆర్. అంబేద్కర్ కోనసీమ వినియోగదారుల సంఘము తరపున చేసిన కార్యక్రమాలు వివరాలు తెలియ జేసే బుక్ లెట్, వినియోగదారుల రక్షణ చట్టం -2019బుక్ అందచేశారు. అజాది కా అమృత్ మహోత్సవాల్లో పాఠశాల, కళాశాలల్లో 2019-వినియోగదారుల రక్షణ చట్టంపై విద్యార్థులకు ప్రతిభ పోటీలు నిర్వహించి, సర్టిఫికెట్ లు ప్రధాన చేసామని, పాఠశాలల్లో కన్స్యూమర్స్ క్లబ్ ఏర్పాటు చేసి విద్యార్థులకు చట్టంపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసామని తెలిపారు.

## వై.రామవరంలో సంపూర్ణ అభియాన్



శతఘ్ని న్యూస్: రంపచోడవరం, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సంపూర్ణ అభియాన్ కార్యక్రమంలో నీతి ఆయోగ్ సంస్థ వారి ఆధ్వర్యంలో వై . రా మ వ ర ం మండలంలో రంపచోడవరం నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే అయినటువంటి శ్రీమతి మిరియాల శిరీష దేవి ప్రోగ్రామునకు హాజరవడం జరిగింది. ఇందులో భాగంగా మన ఎమ్మెల్యేకి దారగడ్డ కానివాడ, బుడ్డగండి, గుర్తుతెడు, పాతకోట రహదారుల గురించి మరియు వై.రామవరం టు మఠం భీమవరం మధ్య ఉన్న రహదారిని మంజూరు చేయమని కోరుతూ అలాగే ఫారెస్ట్ వారి అడ్డంకులను తొలగించి రహదారులను వెంటనే మంజూరు చేసి ప్రారంభించవలసినదిగా వినతిపత్రం ద్వారా జనసేన నాయకులు పుష్పరాజ్, కృష్ణారెడ్డి తదితరులు మరియు టిడిపి నాయకులు గొర్లె శ్రీకాంత్, పల్లాల రమణారెడ్డి, సిరి బాల సామయ్య తదితరులు అలాగే బిజెపి నాయకులు పల్లాల పండురెడ్డి తదితరులు అలాగే కూటమి సర్పంచుల ఆధ్వర్యంలో వినయపూర్వకముగా కలిసి ఎమ్మెల్యేకి అందజేయటం జరిగినది. ఇందుకు కూటమి ఎమ్మెల్యే రోడ్లు మరియు మంచినీరు అలాగే విద్య, వైద్య తదితర అంశాలపై ఏజెన్సీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పైఅధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కార దిశగా చేకూరుస్తానని మాట ఇచ్చి ఉన్నారు. ఇందుకు కూటమి నేతలు ఎమ్మెల్యేని అభినందించారు.

## మంత్రి సవితమ్మని మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు




శతఘ్ని న్యూస్: పెనుకొండ, మంత్రి సవితమ్మని జనసేన పార్టీ ఇన్చార్జ్ ఈడిగ కుమార్, పెనుకొండ మండల కన్వీనర్ మహేష్, సోమందేపల్లి మండల కన్వీనర్ జెబి వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 06 జూలై 2024


## పట్టణ 1 టౌన్ సిఐపై ఎస్పీకి ఫిర్యాదు చేసిన శ్రీమతి వినుత కోటా



శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి, పోలీస్ స్టేషన్ కి న్యాయం కోసం వెళ్లిన మహిళపై అమానుషంగా, బాధ్యతారహితంగా దురుసుగా ప్రవర్తించిన శ్రీకాళహస్తి పట్టణ 1 టౌన్ సిఐ నరసింహ రావు, యస్.ఐ అరుణపై తిరుపతి ఎస్పీ హర్ష వర్దన్ రాజుకి ఫిర్యాదు చేసిన శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా. పోలీస్ స్టేషన్ కి న్యాయం కోసం, కంప్లెంట్ ఇవ్వడానికి వెళ్లిన మహిళ పై దురుసుగా ప్రవర్తించి 7 రోజులు పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పించుకుని అఫ్.ఐ.ఆర్ రిజిస్టర్ చెయ్యకుండా కాలయాపన చేసి, ఇబ్బంది పెట్టిన విషయాన్ని, పోలీస్ స్టేషన్ కి వచ్చే అందరి పట్ల అమర్యాదగా, దురుసుగా ప్రవర్తించడాన్ని ఎస్పీకి ఫిర్యాదు చేసి, తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళలతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని, జనసేన పార్టీపై ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశాడని తెలపడంతో వినుత కోటా నిన్న 1 టౌన్ కి వెళ్లి ప్రశ్నించగా, మహిళ ఇచ్చిన ఫిర్యాదు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించగా, సి.ఐ అమర్యాదగా వ్యవహరించారు, ఇదే విషయమై ఎస్పీని కలుస్తున్న విషయం తెలుసుకుని రాత్రి 11.30 గంటలకి హడావిడిగా ఎఫ్.ఐ.ఆర్ రిజిస్టర్ చేసిన విషయం తెలిపారు. అలాగే గత ప్రభుత్వంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలో అత్యుత్సాహం ప్రవర్తించిన పోలీస్ అధికారుల గురించి ఫిర్యాదు చెయ్యడం జరిగింది. మహిళకు జరిగిన సంఘటనకు విచారం వ్యక్తం చేసి, తక్షణమే విచారణ చేసి చర్యలు తీసుకుంటామని ఎస్పీ హామీ ఇచ్చారు.

## ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన వ్యక్తికి జగన్ వంతపాడటం సిగ్గుచేటు: పెంటేల బాలాజి



శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట, పోలింగ్ బూత్‌లోకి చొరబడి ఈవీఎం పగలగొట్టి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి జగన్ వంతపాడడం సిగ్గుచేటని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో–కన్వీనర్ పెంటేల బాలాజి విమర్శించారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ పిన్నెల్లి మంచివాడు, సౌమ్యుడు అని జగన్ చెప్పడం సిగ్గుచేటని, కుల, మత, ప్రాంతాలేవీ చూడమని చెప్పిన జగన్‌కు 11 సీట్లే ఎందుకొచ్చాయో, పోలింగ్ కేంద్రంలోకి చొరబడి ఈవీఎంను పగలగొట్టేంత మంచితనం ఉన్న ఆయన ఇప్పుడు ఎందుకు ఓడిపోయారో ఆత్మవిమర్శ చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రజాతీర్పుకు వక్రభాష్యాలు చెబుతున్న జగన్ ఎన్నికల్లో ఘోర పరాజయం పొందినా జగన్‌లో మార్పు రాలేదని, ప్రజాతీర్పును గౌరవించేందుకు ఆయన ఇంకా సిద్ధపడలేదు. ఓటమిని అంగీకరించక, రోజుకో మాట చెబుతూనే ఉన్నారని బాలాజి మండి పడ్డారు. నెల్లూరు జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డితో ములాఖత్ అనంతరం జగన్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. రెండు వారాల క్రితం ఈవీఎంల వల్ల తాము ఓడిపోయామని చెప్పిన జగన్, చంద్రబాబు ఇచ్చిన మోసపూరిత హామీల వల్ల 10% ఓట్లు అటువైపు మారి చంద్రబాబు అధికారంలోకి వచ్చారని చెప్పటం శోచనీయమన్నారు. ప్రజలు సుస్పష్టమైన తీర్పు ఇచ్చినా ప్రజల్లో తమపై ఉన్న వ్యతిరేకతను గుర్తించడానికి సిద్ధంగా లేమనే విషయాన్ని చెప్పకనే చెప్పారని పేర్కొన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పు వక్రభాష్యాలు చెబుతూ, అధికార పార్టీపై దుమ్మెత్తి పోయటానికే జగన్ సమయం కేటాయించటం సరికాదన్నారు. ప్రజాతీర్పును గౌరవిస్తూ ప్రభుత్వానికి నిర్ణయాత్మక సలహాలు ఇస్తూ ప్రజా మద్దతు పొందాలని హితవు పలికారు.

## మంత్రి కందులను మర్యాదపూర్వకంగా కలిసిన రమేష్



శతఘ్ని న్యూస్: పర్యాటక శాఖ, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కందుల దుర్గేష్ ని తిరుపతి జనసేన నాయకులు రమేష్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.






## బాబు పాలూరుని మర్యాదపూర్వకంగా కలిసిన పాలకొండ జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: పాలకొండ, వీరఘట్టంలో రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి బాబు పాలూరుని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు రమేష్ పొట్నూరు మరియు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సంయుక్త కార్యదర్శి జనసేన జానీ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బాబు పాలూరు మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలలో ఇంకా చురుగ్గా పనిచేయాలి అని ఉమ్మడి కూటమి తరపున ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి నేరుగా సేవ చేసే అవకాశం మనకి వచ్చింది కనుక ప్రజలకు ఇంకా దగ్గరగా ఉండి వారి కష్టాలకు తోడుగా అండగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరఘట్టం మండల జనసేన నాయకులు ఉదయాన చరణ్, కర్నెన సాయిపవన్, నందివాడ పండు, కరిమెరకాల శ్రీను కలిశారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 06 జూలై 2024






## అంగరంగ వైభవంగా జనసేన పార్టీ జెండాను ఆవిష్కరణ





శతఘ్ని న్యూస్: నందిగామ నియోజకవర్గం వీర్లపాడు మండలం నరసింహారావుపాలెం గ్రామంలో అంగరంగ వైభవంగా జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించిన నందిగామ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త శ్రీమతి తంబళ్ళపల్లి రమాదేవి. వంగవీటి మోహనరంగా 77వ జయంతిని పురస్కరించుకొని వీర్లపాడు మండలం నరసింహరావు పాలెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన జనసేన పార్టీ జెండా దిమ్మెను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తంబళ్ళపల్లి రమాదేవి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన రంగా 77వ జయంతి మనం అందరం జరుపుకుంటున్నాం. ప్రజల హృదయాల్లో నుంచి జన్మించిన వ్యక్తి వంగవీటి మోహన రంగా. ఆయన చనిపోయి ఎన్నో సంవత్సరాలు అయినప్పటికీ, ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు. తరాలు మారినా, యుగాలు మారినా ఎప్పటికీ మర్చిపోలేని వ్యక్తి రంగా మాత్రమేనని అన్నారు. పేద ప్రజల కోసం, ముఠా కార్మిక సంఘాల కోసం రంగా ఎనలేని కృషి చేశారని తెలిపారు. తెలుగు వారు ఉన్నంతకాలం రంగా చేసిన సేవలు మర్చిపోలేనివన్నారు. కొంతమంది నాయకులు ఆస్తులు సంపాదించుకుంటారు కానీ, రంగా మాత్రం తెలుగు రాష్ట్రాల్లో ఉన్న పేద ప్రజల అభిమానాన్ని సంపాదించారు అని అన్నారు. ఆయన పోరాట పటిమ నేటికీ యువత ప్రతిఒక్కరికి స్ఫూర్తిగా నిలిచింది అన్నారు. అలాంటి ఆయన జయంతి రోజున ఆయన యొక్క స్ఫూర్తితో జనసేన పార్టీ జెండా దిమ్మె ఆవిష్కరించడం చాలా గర్వంగా భావిస్తున్నాం అన్నారు. ఎందుకంటే మోహన రంగా గారి తర్వాత అదే పౌరుషం అదే పోరాటపటిమ కలిగి పేద ప్రజల కోసం జనసేన పార్టీని స్థాపించి ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించి ప్రజల కష్టాలపై పోరాటాలు చేసి ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆశీర్వాదం అందుకొని నేడు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న కొణిదల పవన్ కళ్యాణ్ ని ఆరాధ్య దైవంగా భావించి మోహనరంగా జయంతి రోజునే ఈ జెండా ఆవిష్కరణ ఏర్పాటు చేశారు. నందిగామ నియోజకవర్గం క్షేత్రస్థాయిలో జనసేన పార్టీ బలోపేతానికి మరియు అభివృద్ధికి అన్ని గ్రామాలలోనూ జనసేన పార్టీ జెండా దిమ్మెను ఆవిష్కరించడానికి ప్రతి ఒక్క జన సైనికులు వీర మహిళలు జనసేన నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల గాంధీ, విజయవాడ పార్లమెంటరీ సమన్వయకర్త అమ్మిశెట్టి వాసు, జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీమతి కే.శివ పార్వతి, నరసింహారావు పాలెం సర్పంచ్ శ్రీమతి బొమ్మిశెట్టి దుర్గాదేవి, మైలవరం నియోజకవర్గం జనసేన పార్టీ యువ నాయకులు పోలిశెట్టి తేజ, వీర్లపాడు మండలం అధ్యక్షులు బేతనపూడి జయరాజు, నరసింహారావు పాలెం గ్రామ అధ్యక్షులు బోయిన శ్రీనివాస్, డా.వెంకటస్వామి, జనసేన నాయకులు జనసైనికులు మరియు వీర మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా గుత్తాల సుభాష్ చంద్రబోస్ జన్మదిన వేడుకలు





శతఘ్ని న్యూస్: అమలాపురం, గొల్లవిల్లి గ్రామ పంచాయతీ జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు గుత్తాల సుభాష్ చంద్రబోస్ కి జన్మదిన కార్యక్రమానికి శుభాకాంక్షలు తెలియజేయడానికి మండల కాపు అధ్యక్షులు మద్దింశెట్టి సురేష్ జనసేన మండల నాయకులు ఆకులు సూర్యనారాయణ మూర్తి, ఆకుల బుజ్జి, సలాది నాగరాజు, మంచెం బాలకృష్ణ, గనిశెట్టి రాము, నల్లా వెంకటనారాయణ, సలాది బాబి, గోవిందా, మద్దిరెడ్డి అయ్యప్ప జనసేన నాయకులు తెలుగుదేశం నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## వేమూరు నియోజకవర్గ అధికార ప్రతినిధిగా రంగ దాసరి



శతఘ్ని న్యూస్: బాపట్ల, వేమూరు నియోజకవర్గ జనసేన పార్టీ అధికార ప్రతినిధిగా పెరవలిపాలెం గ్రామానికి చెందిన రంగ దాసరిని నియమించడం జరిగింది. గాదె వెంకటేశ్వరరావు నియామకపత్రాన్ని అందజేసారు. ఈ సందర్భంగా రంగ దాసరి మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కష్టపడతానని అన్నారు మరియు ఈ పదవి రావడానికి కృషిచేసిన నియోజకవర్గ సమన్వయకర్త ఊసా రాజేష్ కు ధన్యవాదాలు తెలిపారు.






శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
శనివారం, 06 జూలై 2024








# డ్వాక్రా మహిళల అండగా ఎమ్మెల్యే బత్తుల ఉద్యమం

★ జి.యర్రంపాలెం బ్యాంక్ ఆఫ్ బరోడా ఎదుట డ్వాక్రా మహిళలతో కలిసి ధర్నా చేసిన ఎమ్మెల్యే బత్తుల
★ బ్యాంక్ ఆఫ్ బరోడా ఉద్యోగి నాని బాబు, అతనికి సహకరించిన వారి అవినీతిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బత్తుల డిమాండ్

శతఘ్ని న్యూస్: రాజానగరం, డ్వాక్రా మహిళల సొమ్ము స్వాహా చేసిన బ్యాంకు ఉద్యోగిపై తక్షణం చర్యలు తీసుకోవాలని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ డిమాండ్ చేశారు. నియోజకవర్గంలోని జి.యర్రంపాలెం బ్యాంక్ ఆఫ్ బరోడా వద్ద డ్వాక్రా మహిళలతో కలిసి శుక్రవారం ధర్నా నిర్వహించారు. తమకు చెందిన సుమారు 80 లక్షల రూపాయలను బ్యాంకు బిజినెస్ కరస్పాండెంట్ గా పనిచేస్తున్న నానిబాబు అనే వ్యక్తి కాజేసాడని సుమారు వెయ్యి మంది మహిళలు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు. ఈ మహిళల ఆందోళనకు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సంపూర్ణ మద్దతు తెలియజేసి, ఆయన కూడా ఉద్యమించారు. ఎంతో కష్టపడి డ్వాక్రా మహిళలు సొమ్ములు దాచుకుంటే ఆ మొత్తాన్ని బ్యాంకు ఉద్యోగి నానిబాబు దోచుకోవడం ఏమిటని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు చెందిన డ్వాక్రా మహిళలను వంచించడం దారుణమైన విషయం అన్నారు. వెంటనే బ్యాంక్ అధికారులు ఈ అవినీతికి పాల్పడిన బ్యాంకు ఉద్యోగి నాని బాబుపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే బలరామకృష్ణ డిమాండ్ చేశారు. డ్వాక్రా మహిళలకు అన్యాయం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ స్వయంగా ఉద్యమించడంతో బ్యాంక్ అధికారులు దిగివచ్చారు. ఎమ్మెల్యే బలరామకృష్ణతో చర్చలు జరిపారు. డ్వాక్రా మహిళల సొమ్ము కాజేసిన ఉద్యోగి నాని బాబుపై విచారణ జరిపి కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. బాధిత మహిళలకు న్యాయం జరిగే వరకు వారికి పూర్తిగా అండగా ఉంటామని బలరామకృష్ణ హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ స్వయంగా రంగంలోకి దిగడంతో బ్యాంక్ అధికారులు చర్చలకు వచ్చి బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ & రికవరీ అధికారులు కృష్ణ, సురేష్, తూర్పుగోదావరి జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్.వి.వి.ఎస్ మూర్తి డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ జనార్ధన్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ హేమ, డీఎస్పీ శ్రీనివాసులు, సర్కిల్ ఇన్స్పెక్టర్ కాశీ విశ్వనాథ్, ఎస్సై 1 పవన్ కుమార్, ఎస్సై 2 మనోహర్ అధికారుల సమక్షంలో వారి ఎదుట 45 రోజులలో బాధితులకు న్యాయం చేస్తామని ఎమ్మెల్యే బత్తుల హామీ ఇవ్వడం జరిగింది.

# ఎన్టీఆర్ విగ్రహం ధ్వంసం చేసిన నిందితులపై కఠినచర్యలు తీసుకోవాలి - ఎమ్మెల్యే బత్తుల



శతఘ్ని న్యూస్: రాజానగరం, సీతానగరం మండలం మిర్తిపాడు గ్రామంలో ఎన్టీఆర్ సెంటర్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహాన్నికొంతమంది దుండగులు కారుతో గుద్ది ధ్వంసం చేసిన విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ హుటాహుటిన బయలుదేరి మిర్తిపాడు గ్రామంలో సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని పర్యవేక్షించారు. అనంతరం పోలీస్ అధికారులతో మాట్లాడి శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చూడాలని బత్తుల ఆదేశం. నిందితులను గుర్తించి అరెస్ట్ చేసిన పోలీస్ అధికారులు. అనంతరం బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ ఇటువంటి నీచపు దుశ్చర్యకు కారకులైన నిందితులపై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలంటూ పోలీస్ శాఖ అధికారులను ఆదేశించారు. గ్రామంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఎన్డియే కూటమి నాయకులతో చర్చలు జరిపి ఎన్టీఆర్ విగ్రహాన్ని పునర్నిర్మించాలని తెలియజేసారు.

# డయేరియా బాధితులను పరామర్శించిన బత్తుల



శతఘ్ని న్యూస్: రాజానగరం, సీతానగరం మండలం,లంకూరు గ్రామంలో డయేరియా బాధితులను తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జనసేన పార్టీ వీరమహిళా సాధికార కమిటీ కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి పరామర్శించారు. రోగులను వారి ఇళ్ల వద్దకు వెళ్లి పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. సీతానగరంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న డయేరియా బాధితులను జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, బత్తుల వెంకటలక్ష్మి పరామర్శించారు. వారికి అందుతున్న వైద్య సేవలపై వైద్యులతో మాట్లాడారు. బాధితులందరికీ మెరుగైన వైద్యశాల అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్.డీ.ఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



